# Official Spokesperson's response to media queries regarding developments in Yemen

December 24, 2020

# యెమెన్‌లో పరిణామాలకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

డిసెంబర్ 24, 2020

**యెమెన్‌లో పరిణామాలకు సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

“రియాద్ ఒప్పందాన్ని అమలు చేసే దిశగా, కొత్తగా అధికార భాగస్వామ్య కేబినెట్‌ను ఏర్పాటు చేస్తూ యెమెన్‌లో చోటుచేసుకున్న సానుకూల పరిణామాలను భారత్ స్వాగతిస్తోంది. ఈ పరిణామాలు సాకారం కావడంలో ప్రధాన పాత్ర పోషించిన కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా మరియు ఇతరత్రా పక్షాలను మేము అభినందిస్తున్నాం, అలాగే యెమెన్‌లో వివాదానికి ఒక సమగ్ర పరిష్కారం కోసం దీన్ని ఒక కీలకమైన అడుగుగా మేము భావిస్తున్నాం. యెమెన్ సమాజంలోని అన్ని వర్గాలకూ భాగస్వామ్యం కల్పిస్తూ జరిపే రాజకీయపరమైన చర్చల ద్వారా, ఆ దేశ సమైక్యత మరియు సమగ్రతను పరిరక్షించేందుకు చేపట్టే అన్నిరకాల ప్రయత్నాలకూ మేము మద్దతిస్తాం.”

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 24, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.